

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శనివారం । 24 । ఫిబ్రవరి । 2024 పేజీలు: 8


## నగరాలకు దీటుగా కోదాడ పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే పద్మావతి

2



### చిన్న పిల్లలు పోలియో వ్యాధిబారిన పడకుండా

# జాగ్రత్తలు పాటించాలి

**5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి**

**జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన**




నల్లగొండ పిబ్రవరి 23(ప్రజాజ్యోతి): చిన్న పిల్లలు పోలియో వ్యాధిబారిన పడకుండా మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ట్రాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మార్చి 3 న ప్రత్యేకంగా ఏర్పాటు చేసే పోలియో కేంద్రాలలో 5 సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, 3 వ తేదీ ఏదైనా కారణం చేత చుక్కలు వేయించుకోలేని వారికి 4, 5 తేదీలలో ఇల్లిల్లు తిరిగి పోలియో బృందాలు పోలియో చుక్కలు వేస్తాయని తెలిపారు. నల్గొండ జిల్లాలో సుమారు లక్ష 54 వేల 895 మంది 5 సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నారని, వారందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు సైతం పిల్లలు పోలియో బారిన పడి వికలాంగులు కాకుండా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 1070 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, అలాగే 4280 పల్స్ పోలియో బృందాలను నియమించామని, 107 మంది సూపర్వైజర్ల ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతంలోని పల్స్ పోలియో బృందాలు మురికివాడ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అలాగే ప్రాంతాల నుండి వచ్చిన వారికి, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఫ్యాక్టరీల లో పని చేసే వారి పిల్లలు, ఇతర చోట్ల పని చేసే వారి 5 సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జమీర్, సర్వేలేన్స్ మెడికల్ అధికారి డాక్టర్ ప్రశాంత్, జిల్లా టాస్కోఫర్స్ కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు.





## పిడిఎస్ రైస్ 20 క్వింటాళ్ల బియ్యం అక్రమ నిల్వ చేసిన నిందితుడు అరెస్ట్

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు జిల్లా యస్.పి చందనా దీప్తి**

నల్లగొండ పిబ్రవరి 23(ప్రజాజ్యోతి): ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందనా దీప్తి శు క్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. శుక్రవారం జిల్లా యస్.పి చందనా దీప్తి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు నల్గొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో నార్కట్ పల్లి పరిధిలో గల ధనలక్ష్మి రైస్ మిల్ ఎదురుగా దోసపాటి వేణు తండ్రి నర్సయ్య నార్కట్ పల్లి కి చెందిన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 43 బస్తల్లో 20 కింటాల్ పీడీఎస్ బియ్యం ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి చందనా దీప్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలైన గంజా, జూదం బెట్టింగ్, అక్రమ పీడీఎస్ రైస్

..మిగతా 2లో

**ఈనెల 24,25,26 తేదీలలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామిదేవాలయంలో**

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు బిఎల్ఆర్, జైవీర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు



2

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన కొండ మల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మల్లు భట్టి విక్రమార్కను తొలిసారిగా వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన కొండ మల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి. అనంతర మండలంలోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అని అదేవిధంగా దేవరకొండ శాసన సభ్యులు నేనవత్ బాలు నాయక్ గారి ఆధ్వర్యంలో కొండ మల్లేపల్లి మండలంలో అధికారికంగా పర్యటించాలి పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా కొండ మల్లేపల్లి మండలానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలిని ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి కోరారు.





## ఈనెల 24,25,26 తేదీలలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామిదేవాలయంలో

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు బిఎల్ఆర్, జైవీర్ రెడ్డి**

**ఆలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు**

మిర్యాలగూడ,ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ, లక్ష్మణ,ఆంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఈనెల 24,25,26 వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, ప్రముఖ రైస్ మిల్లర్ సాతునూరి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ మండల పరిధిలోని చిల్లా పురం గ్రామంలో నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవాలయంలో గణపతి కీర్తి ధ్వజ విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాలను శనివారం నాడు వేద పండితులు అనుమల వెంకటేశ్వర శర్మ, శరత్ కుమార్ శర్మల పర్యవేక్షణలో శని, ఆది, సోమవారాలలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడ తాయని తెలిపారు. శనివారం ఉదయం మంగళ వాయిద్యాలతో గోపూజ, వేద స్వస్తి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం కార్యక్రమాలతో పాటు సాయంత్రం అగ్ని మధనం, వాస్తు మండపారాధన, వాస్తు హోమం అనంతరం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా 25వ తేదీ ఆదివారం విఘ్నేశ్వర పూజతో ప్రారంభమై సాయంత్రం వేళ బలిహరణ శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ట, ఊరేగింపు, రామ తారక మూల మంత్ర హోమాలు నిర్వహించబడతాయని సాయంత్రం తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు. 26వ తేదీ సోమవారం విఘ్నేశ్వర పూజతో ప్రారంభమయ్యే కార్యక్రమాలు ఉదయం 10:10 నిమిషాలకు ఉత్తరా నక్షత్ర యుక్త, మేషలగ్న పుష్కరాంశమున ప్రతిష్ట ముహూర్తము, యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసము కళా హోమం తోబాటు సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట దేవతలకు ప్రధమ పూజ, మంటప ఆవాహిత, దేవతా హోమములు, మహా పూర్ణాహుతి, శాంతి కళ్యాణం ఆశీర్వచనం తో పాటు తీర్థ ప్రసాదాలు వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు. 26వ తేదీ జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్ ),నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా ఎస్పీ చందన దీప్తి, మిర్యాలగూడ ఆర్డీవో బి చెన్నయ్య, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర రైసుమిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ల తోబాటు పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు, గ్రామ పెద్దలతో పాటు ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, దాతలు హాజరు అవుతారని మూడు రోజులు పాటు అత్యంత వైభవపీతంగా నిర్వహించబడే ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు సాతునూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి అనుముల శ్రీనివాస్ రెడ్డిలు కోరారు.



# నగరాలకు దీటుగా కోదాడ పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

**గత ప్రభుత్వ హాయంలో కోదాడ నియోజకవర్గ నిర్లక్ష్యానికి గురైంది**

**ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తా**

**అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా**

**48 కోట్ల బడ్జెట్‌తో కోదాడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన...**

**ఎమ్మెల్యే పద్మావతి**



కోదాడ టౌన్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): నగరాలకు దీటుగా కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు.



శుక్రవారం కోదాడ పట్టణంలో విజయవాడ రోడ్డు వద్ద వై జంక్షన్ లో కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్వాగత ద్వారా నిర్మాణానికి శ్రీరంగపురం, బాలాజీ నగర్ లో 2 కోట్ల 86 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి, ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద కూడలి అభివృద్ధికి 50 లక్షల రూపాయలతో, చెరువు కట్ట సుందరీకరణకు 8 కోట్ల రూపాయలతో, శ్రీమన్నారాయణ కాలనీలో అమృత్ 2.0 పథకం కింద త్రాగునీటి కొరకు 25 కోట్ల 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని 18 వ వార్డులో 8 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను, ఆరో వార్డులో 4 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును , శ్రీమన్నారాయణ కాలనీలో 6 లక్షలతో నిర్మించిన పార్కు ను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కోదాడ నియోజకవర్గ అని రంగాల్లో నిర్లక్ష్యానికి గురైందన్నారు. మంత్రి ఉత్తమ సహకారంతో ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గ ప్రజానీకానికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తుందన్నారు. ఎక్కడ అవినీతి లేకుండా ప్రజలకు పారదర్శకమైన పాలన అందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల లోపే కోట్ల రూపాయల బడ్జెట్ కోదాడ నియోజకవర్గానికి మంత్రి సహకారంతో మంజూరయ్యాయి అన్నారు.

# పిడిఎస్ రైస్ 20 క్వింటాళ్ల బియ్యం అక్రమ నిల్వ చేసిన నిందితుడు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...



రవాణా, లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ లాంటి నేరాలు అలవాటుగా చేస్తున్న వారి పై పి డి ఆక్ట్ చట్టం నమోదు చేస్తామని అన్నారు.అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడం కోసం నిరంతరం స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తమని అన్నారు.

# ఆధార్ సెంటర్ లేక ప్రజలు అవస్థలు

నిడమనూరు, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం నూతన మండలాలను తెలంగాణ ప్రభుత్వం 2016లో ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లాలోని అనుముల ,పెద్దవూర మండలాల్లోని గ్రామాలు మారుమూల కృష్ణపట్టె ప్రాంతాలలోని గిరిజన తండాలతో కలిపి 34 గ్రామపంచాయతీలతో నూతనంగా తిరుమలగిరి (సాగర్) మండలాన్ని ఏర్పాటు చేశారు. మండలం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ మండల కేంద్రానికి ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయనేలేదు. దీంతో మండలంలోని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కృష్ణపట్టి ప్రాంతంలోని గిరిజన తండాలతో కలిపి ఏర్పాటు చేసిన మండలం కావడంతో నిరక్షరాస్యులైన గిరిజన ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వాలు ప్రస్తుతం ప్రతి పథకానికి ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటుండటంతో ఇప్పటికే ఆధార్ కార్డు పొందని వారు, ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకునేవారు, ఆధార్ కార్డులో డేట్ అఫ్ బర్త్, అడ్రస్ మార్పులు, పిల్లలకు ఆధార్ కార్డును నూతనంగా పొందడానికి, పిల్లల ఆధార్ కార్డు ఐదు సంవత్సరాల అనంతరం అప్డేట్ చేసుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవడానికి మండల కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న త్రిపురారం, అడవిదేవులపల్లి, పీఏపల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఉదయం తెల్లవారుజామున చిన్న పిల్లలతో సహా బయలుదేరి ఆధార్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూ లైన్‌లో వేచి ఉంటున్నారు.

దీంతో మధ్యాహ్నం లేక సాయంత్రం వరకు తమ వరుసక్రమం వస్తుండడంతో ఆకలితో పస్తులతో అలమటిస్తున్నారు. గ్రామాల్లో పరిపాలన సౌలభ్యం కొరకు కొత్త మండలాలు ఏర్పాటు సరే.. మరి వాటి పాలనాదక్షతకు సరైన అవసరాలు కల్పించకపోవడం శోచనీయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మండల కేంద్రానికి ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**సెంటర్ ఏర్పాటు చేయాలి**


**: బాసిరెడ్డి సైదిరెడ్డి, నేతాపురం**

తిరుమలగిరి (సాగర్) మండలాన్ని 2016లో ఏర్పాటు చేసిన తర్వాత మండల ఏర్పడి ఎనిమిది ఏళ్ళు గడుస్తున్నా అధికారులు నేటికీ ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయలేదు. ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేయించాలంటే పక్క మండలాల్లో ఉన్న ఆధార్ సెంటర్లకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చిన్న పిల్లలు కలిగిన తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రానికి వెంటనే నూతనంగా ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలి.

# చికిత్సలో మా దగ్గర ఎలాంటి తప్పు జరగలేదు

## నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం
## శాస్త్రీయ అవగాహన లేకుండా తప్పుడు ప్రచారం తగదు
## డాక్టర్ రవీందర్ రెడ్డి






మిర్యాలగూడ, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): శాస్త్రీయ అవగాహన లేకుండా తమ ఆసుపత్రి పై తప్పుడు ప్రచారం చేయడం తగదని,రోగులకు చికిత్స అందించడం లో తాము ఎలాంటి తప్పు చేయలేదని, నిరూపిస్తే ఏ శిక్ష కైనా సిద్ధంగా ఉన్నామని మిర్యాలగూడ పట్టణంలోని రివర్ హాస్పిటల్ యం.డి.డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 8 నెలల క్రితం చావు బతుకుల మధ్య గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ అవంతి పురానికి చెందిన ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి జాయిన్ అయ్యాడని, అతనికి గుండెలోని హెూల్స్ మూసుకుపోవడంతో రెండు సెట్టింగ్స్ లో నాలుగు స్టంట్ లు వేశామని, ఎల్ఓడి రక్తనాళం లో రెఫ్యూజ్ డిసీజ్ ద్వారా పూర్తిగా చెడిపోవడంతో అక్కడ స్టంట్ వేయటం కుదరలేదని, అయినప్పటికీ రోగి ప్రాణాలు కాపాడేందుకు అత్యంత ఖర్చుతో కూడిన ఐవస్ మిషన్ ద్వారా ట్రీట్మెంట్ అందించామని వివరించారు. నెలరోజుల తర్వాత మరొకసారి ఆస్పత్రికి వచ్చినప్పుడు పోబా ట్రీట్మెంట్ ఉచితంగా చేసి పంపించామని కాగా 8 నెలల తర్వాత స్టంట్ లు వెయ్యకుండానే తమ వద్ద డబ్బులు గుంజారంటూ నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ట్రీట్మెంట్ కు సంబంధించిన రికార్డెడ్ సిడి తమ వద్ద ఉందని, ప్రపంచంలోని ఏ కార్డియాలాజిస్ట్ ద్వారా ఆయినా పరిశీలించుకోవచ్చని తెలిపారు. చికిత్సలో తమ వద్ద ఎలాంటి తప్పు జరగలేదని ఎక్కడైనా నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఎలాంటి శాస్త్రీయ అవగాహన లేకుండా ఏదో ఆశించి తమ ఆసుపత్రి పై బురద చల్లేందుకు కొంతమందితో కలిసి మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. మెరుగైన వైద్య సేవలు, అత్యున్నత ప్రమాణాలు సాధించిన వైద్యులతో తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించే లక్ష్యం తోటే ఈ ప్రాంతానికే చెందిన తాము ఆస్పత్రి ఏర్పాటు చేశామని తెలిపారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కోరారు.

# చెక్ డ్యాంలు పూర్తి చేయిస్తా

## అక్రమ ఇసుక రవాణా అడ్డుకుంటా
## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

ఫిబ్రవరి 23 అడ్డగూడూరు ప్రజా జ్యోతి న్యూస్ ః: బిక్కేరు వాగులో చెక్ డాంలు పూర్తి చేసి ఈ వాగులో అక్రమ ఇసుక రవాణా అడ్డకుంటానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు శుక్రవారం తన స్వగ్రామమైన ధర్మారం గ్రామంలో తను కౌలుచేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి పొలం పక్కనే బిక్కేరు వాగులో చెక్ డాం పనులను పరిశీలించారు వాగులో ఇసుక రవాణా కోసం వేసిన రోడ్డును చూసి ఆందోళన వ్యక్తం చేశారు ప్రజలు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక రవాణాను చూసి కాంగ్రెస్ పార్టీకి తుంగతుర్తి నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించారు ప్రజలకు రుణపడి ఉంటూ ఈ ప్రాంత సహజ వనరులను



కాపాడుతామన్నారు తదనంతరం గ్రామంలో అబివృద్దిని పరిశీలించారు గ్రామంలో సిసిరోడ్లు, మురుగు కాల్వలు పాఠశాల వసతులు ఐకేపీ నిర్వహణకు స్థలం పరిశీలించారు గ్రామస్తులను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారుఅధికారులతో సమీక్షించారు ఈ కార్యక్రమంలో రైతులు, వల్లభట్ల రవీందర్రావు, గంగరాజు, నర్సిరెడ్డి,కొమరయ్య,భిక్షం,లాదినేని యాదగిరి, ఆంజనేయులు, చుక్క యాదగిరి,పలు శాఖల అధికారులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోలాటం పోటీలను ప్రారంభించిన సీఐ రామకృష్ణారెడ్డి

మునగాల ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): మునగాల మండలం బరగతి గూడెం గ్రామంలో శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామిబ్రహ్మోత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కోలాటం పోటీలను మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆలయ కమిటీ వారికి సూచించారు ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై బైరెడ్డి అంజిరెడ్డి మరియు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

హాలియా, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : నల్లగొండ జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక ఈనెల 25వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపికలో క్రీడాకారులు 85 కేజీల లోపు బరువు కలిగి ఉండాలని వారు కోరారు క్రీడాకారులు ఆధార్ కార్డు తో ఎంపిక లో పాల్గొనాలని నల్గొండ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.భూలోకరావు,ప్రధాన కార్యదర్శి గొట్టిపాటి కర్తయ్య లు తెలియజేశారు.

# భౌతిక కాయానికి జానా రెడ్డి నివాళి



హాలియా,ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మాతృమూర్తి కుందూరు రాములమ్మ అకాల మరణం చందగా పార్థివ దేహానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.జానారెడ్డి తో పాటు మాజీ ఎడమ కాలువ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకులూరి నారాయణ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, ఎడవల్లి నరేందర్ రెడ్డి,చిట్టిప్రోలు యాదగిరి,జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి,మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మజహార్ మోహినుద్దీన్, పొదిల కృష్ణ,పిల్లి ఆంజనేయులు, మండల యూత్ అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ,కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,కుందూరు రాజేందర్ రెడ్డి,కోటా నాగిరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడారి చిన్నభిక్షం పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామక్రిష్ణారెడ్డి



అడ్డగూడూర్ ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి న్యూస్: అడ్డగూడూర్ మండల పరిధిలోని మానాయికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కడారి లింగమల్లు తండ్రి కడారి చిన్నభిక్షం అనారోగ్యం కారణంతో నిన్నటిరోజున సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో చిన్నభిక్షం తుదిశ్వాస వదిలారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుడు కంచర్ల రామక్రిష్ణారెడ్డి చిన్నభిక్షం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఆయనతోపాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి యంపిపి దర్శనాల అంజయ్య సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు అడ్డగూడూరు మాజీ యంపిటీసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డిబిసి మండల అధ్యక్షుడు కడారి సైదులు మానాయికుంట సర్పంచ్ బోడ సుభద్ర వెంకన్నబిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపుమానాయికుంట గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్మనబోయిన మహేష్ గట్టుసింగారం గ్రామశాఖ అధ్యక్షుడు పోన్నాల నవీన్ నాయకులు మేడబోయిన యాదగిరి మేడబోయిన వెంకన్న, మేడబోయిన పరమేష్, దేశబోయిన నాగయ్య,కొమ్ము రవీందర్,ఉప్పల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

మునగాల ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): మునగాల మండలం ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరావృద్ధ అనాధ ఆశ్రమంలో మండల పరిధిలోని కృష్ణా నగర్ గ్రామానికి చెందిన వీరంశెట్టి సైదులు కుమారుడు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాధ వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఆవుల సైదేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైదేశ్వర రావు మాట్లాడుతూ ఇలా పుట్టినరోజు సందర్భంగా ఆడంబరాలకు పోకుండా ప్రతి ఒక్కరు వారి వారికి అందుబాటులో ఉన్న ఇలాంటి ఆశ్రమాలలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఆదుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సైదులు ను ఆదర్శంగా తీసుకొని. వారి వారి గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఇలా ఆశ్రమాలలో వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందించి వారికి అండగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులు వరుణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇలా ఆశ్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులకు దాతృత్వం గల దాతలు ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు సహకారాలు అందించి ఇంకా ఇలా నిరాదరణకు గురైన వారిని ఆదుకునేందుకు సహకరించాలని సైదేశ్వర్ రావు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ, రామయ్య, సైదమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రిపదవి ఇవ్వాలని ప్రత్యేక పూజలు

పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి):మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రిపదవి ఇవ్వాలని మునుగోడు మండల పరిధి చీకటిమామిడి గ్రామంలో స్వయంభు శ్రీ సీతారామ ఆలయంలో పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పూజలు, హెూమం కార్యక్రమాలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గ కాంగ్రెస్ఎమ్మెల్యేల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్రంలోనే అత్యధిక స్థానాలు గెలుచుకున్న నల్లగొండ జిల్లాను ముందంజలో ఉంచారని అన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ స్థానాలు అత్యధికంగా గెలుచుకొని రాష్ట్రాన్నే ముందంజలో నిలబెట్టే దిశగా కష్టపడతామని, మునుగోడు నియోజకవర్గ ప్రజల,చీకటి



మామిడి గ్రామ ప్రజల ఆకాంక్ష,నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డినీ మీడియా సమక్షంలో కోరారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సైదులు,మేకల మల్లయ్య,పాలకూరి యాదయ్య,పోలగోని ప్రకాష్ గౌడ్,అనంతుల లింగస్వామి



గౌడ్,జీడిమడ్ల ధర్మయ్య,రడం వెంకన్న, అనంత శ్రీను,కొంపెల్లి శ్రీను,జీడిమెట్ల సునీల్ సులేమాన్, సిలువెరు సత్తయ్య,మాదగోని రాములు, నరసింహ, రమేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మునగాల ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): మునగాల మండల వ్యాప్తంగా సుమారు 43 లక్షల రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను కోదాడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో లబ్ధిదారులకు చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులలోనే ఇచ్చిన హామీలలో రెండు హామీలు నెరవేర్చామని, ఈ నెల 27న 200యూనిట్ల ఉచిత కరెంటు ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల ఎమ్మార్వో ఆంజనేయులు, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ఎలక నరేందర్ రెడ్డి, కాసర్ల శ్రీను (బోస్), నారాయణ గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి మరియు ఇతర గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎడిఈ నాగేశ్వరరావ



మునుగోడు ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా మునుగోడు డివిజన్ పరిధిలో నున్న విద్యుత్ లబ్ధిదారులంతా ఈ నెలాఖరులోగా రేషన్ కార్డు,ఆధార్ కార్డు,ఇంటి కరెంటు బిల్లు సర్వీస్ నెంబర్ ను లింకు చేయించుకోవాలని మునుగోడు సబ్ డివిజన్ ఆఫీసు నందు శుక్రవారం రోజున మూడు మండలాల విద్యుత్ అధికారులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు సబ్ డివిజన్ ఎన్ సురేష్ కుమార్, చండూర్ ఏఈ వి శ్రీనివాసరావు,గట్టుప్పల్ ఏఈ ప్రవీణ్ కుమార్, సబ్ ఇంజనీర్లు ఎన్ రంజిత్, నాగయ్య, అసిస్టెంట్ లైన్మెన్ నరసింహ, సబ్ డివిజన్ విద్యుత్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థిని అదృశ్యం

నడిగూడెం ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా ఉమ్మడి నడిగూడెం మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన మాదాసు మమత 18 (సంవత్సరములు) బీటెక్ సెకండియర్ చదువుతుండగా ఈ నెల 21వ తారీకు నుండి తన కూతురు కనిపించడం లేదని తండ్రి మాదాసు ఉపేందర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.

## యస్.సి. స్టడీ సర్కిల్‌లో గ్రూప్ వన్ కోసంశిక్షణ

నల్లగొండ పిబ్రవరి 23(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని 12 జిల్లా కేంద్రాలలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్-వన్ మరియు ప్రభుత్వంచే భర్తీ చేయబడే ఇతర ఉద్యోగాల పోటీపరీక్షల శిక్షణ కొరకు నోటిఫికేషన్ నేడు అనగా 23 తేదీన రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల స్టడీ సర్కిల్ రాష్ట్ర డైరెక్టర్ సి శ్రీధర్ గారు నోటిఫికేషన్ జారీ చేశారని, నల్గొండ జిల్లా మరియు యాదాద్రి- భువనగిరి కి జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి అని నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒక్కొక్క స్టడీ సర్కిల్ నందు 100 మందికి రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వబడుతుంది. ఇందులో ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 15 శాతం సీట్లు ఉంటాయి. మొత్తంగా 33% సీట్లు మహిళలకు, 5 శాతం సీట్లు వికలాంగులకు రిజర్వ్ చేయబడ్డాయి. భోజనం, వసతి, ఉత్తమ ఫ్యాకల్టీతో శిక్షణ, స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాసులు, రెఫరెన్సుకై వందలాది పుస్తకాలు, నిరంతర మూల్యాంకనకై వారాంతపు పరీక్షలు మొదలగునవి కలిగిన ఈ శిక్షణ ఐదు నెలలపాటు కొనసాగుతుంది. ఈ స్టడీ సర్కిల్లలో ప్రవేశానికై ఎంపిక, పోటీ పరీక్ష ద్వారా నిర్వహించబడుతుంది. అట్టి పరీక్షకై నేటి నుంచి అనగా ఫిబ్రవరి 23, 2024 నుండి, స్టడీ సర్కిల్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకొనవచ్చును. దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరి తేదీ మార్చి 6, 2024. పరీక్ష యొక్క హాల్ టికెట్లు మార్చి 7వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చును. పోటీ పరీక్ష మార్చి 10, 2024 నాడు ఉదయం 11.00 గంటలు నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు స్టడీసర్కిల్స్ ఉన్న జిల్లా కేంద్రాలలో నిర్వహించబడుతుంది. ఆయా జిల్లా స్టడీసర్కిల్ పరిధిలో ఉత్తీర్ణత పొంది మెరిట్ సాధించిన 100 మందిని (రిజర్వేషన్లను వర్తింపజేస్తు) శిక్షణ కొరకు ఎంపిక చేయడం జరుగుతుంది. శిక్షణ మార్చి 18, 2024 నుంచి మొదలై ఆగస్టు 17, 2024 న ముగుస్తుందని తెలిపారు. ఎంపిక అయినవారికి, అట్టి సమాచారం వారి మొబైల్ కి ఫోన్ ద్వారా మెసేజ్ ద్వారా వాట్సాప్ ద్వారా తెలియజేయబడుతుంది. మెయిల్ కూడా పంపించబడుతుంది. అంతే కాకుండా ఎంపికైన వారి వివరాలు స్టడీ సర్కిల్ లోనూ, ఆయా జిల్లాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలోనూ, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయంలోనూ నోటీసు బోర్డుపై ఉంచబడతాయి. యస్.సి., యస్.టి., బి.సి (మైనారిటీలతో సహా) కులాలకు చెందిన, నలభై నాలుగేళ్ళలోపు వయసు కలిగిన, డిగ్రీ పరీక్ష ఉత్తీర్ణులైన, సంవత్సరానికి మూడులక్షల లోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్యర్థులు ఈ ప్రవేశపరీక్షకై దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని చెప్పారు. కాబట్టి అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ 1) కులం సర్టిఫికెట్, 2) ఒక సంవత్సరం నిండనటువంటి ఆదాయం సర్టిఫికెట్, 3) డిగ్రీ సర్టిఫికెట్ 4) వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, 5) ఆధార్ కార్డు, 6) పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్, 7) అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని స్టడీ సర్కిల్ జేన్ వెబ్సైట్,%ళ్ట్రజూ://.ంంఎర్బసఎఎఅతీ-ఎశ్రీవ.ఎశీ.ఱఅ%/ నందు అప్లై చేసుకోవాల్సిందిగా నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలియజేశారు. ఇతర వివరాల కొరకు సంప్రదించు నంబర్స్ 8465035932, 9603167257, 9010895239 కు సంప్రదించగలరు.



## రామాలయం పునర్నిర్మాణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి కొనసాగుతున్న విరాళాలు

కోదాడ టౌన్ ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి) పట్టణంలోని కోదండ రామాలయం ఉన్న నిర్మాణం గావించుకొని మార్చ్ 20న విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం జరగనున్న నేపద్యంలో పట్టణానికి చెందిన పలువురు భక్తులు కుల మతాలకతీతంగా తమ భాగస్వామ్యం దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఉండాలని ఆశిస్తూ విరాళాలను అందజేస్తున్నారు పట్టడానికి చెందిన చెరుకూరి ప్రభాకర్ రావు ఐదు లక్షలు దంతాల నాగయ్య రెండు లక్షలు కల్లూరు సత్యనారాయణ రెండు లక్షలు సుతారి వెంకయ్య కుమార్తె రూ రెండు లక్షలుఅమరనాయుని వేదాంత రావు ప్రేమ్ కరణ్ రెడ్డి లు లక్ష రూపాయలు పశ్య నవీన్ రెడ్డి లక్ష రూపాయలు చింతల వీరయ్య లక్ష రూపాయలు డాక్టర్ సుబ్బారావు లక్ష రూపాయలు డాక్టర్ రామారావు లక్ష రూపాయలు ఏర్నేని వెంకటరత్నం బాబు లక్ష రూపాయలు పోటు వెంకటేశ్వరరావు లక్ష రూపాయలు మోత్కూరి నాగాచారి లక్ష రూపాయలు రంగిశెట్టి వెంకటప్పయ్య లక్ష రూపాయలను కేతిరెడ్డి అమృత రెడ్డి లక్ష రూపాయలను విగ్రహ ప్రతిష్ట నిర్వాహన కమిటీ వారికి అందజేశారు వీరితోపాటు పలువురు 50 వేలు 25వే లను విరాళంగా అందజేశారు

## పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత

హుజూర్ నగర్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మార్చి 3వ తేదీ నుంచి మూడు రోజులపాటు పల్స్ పోలియో నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత తెలిపారు. శుక్రవారం హుజూర్ నగర్ లో నిర్వహించిన వైద్య సిబ్బంది, ఆశ, అంగన్వాడి అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో మండలంలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మొదటిరోజునే 90శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని, గృహ సందర్శనలో మిగతా పిల్లలను గుర్తించి తదుపరి రెండు రోజుల్లో పోలియో చుక్కలు వేయాలన్నారు. పోలియో కేంద్రాలతోపాటు , బస్టాండ్లలో, అపార్ట్మెంట్ నిర్మాణాలు జరిగే చోట, సంచార జాతుల నివాస స్థలాల్లో, ఇటుక బట్టీల వద్ద పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, రూట్ సూపర్వైజర్లు నూర్జహాన్ బేగం, సీహెచ్ .పద్మ, గజగంటి ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# కనుల పండుగగా శాంతి కల్యాణం

**ఆలయ అభివృద్ధికి సహకరిస్తా...... కనుల పండువగ శ్రీరంగపురం అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం....... కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి 21వ వార్షికోత్సవం ఆలయ అభివృద్ధి కమిటీ.**





కోదాడ టౌన్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) అధ్యక్షులు వనపర్తి.రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం భక్తజన సమూహంలో కనుల పండువగ నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు లు శాంతి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదానాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అభయాంజనేయ స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుఖక్షంగా ఉండాలన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వనపర్తి.రామయ్య, మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల, చింతకుంట్ల.లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు, చంద్రశేఖర్, క్రి.శివా, సుబ్బారావు ఆలయ కమిటీ కోశాధికారి బెక్కం. వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు మల్లు. దుర్గా రెడ్డి,కుర్రి. నరసయ్య, పల్లా.వెంకటేశ్వర్లు,చిత్తలూరి. రామయ్య,మల్లు. బిక్షు రెడ్డి,దాచేపల్లి. నరేష్,వనపర్తి. వీరయ్య, పల్లా.నరసయ్య తదితరులు పాల్గొన్నారు.....



# సాగర్ ఆయకట్టు రైతులను ఆదుకోవాలి

**జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి**

హుజూర్ నగర్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): ఎండిపోతున్న సాగర్ ఆయకట్టు పంటపొలాలకు సకాలంలో సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని హుజూర్ నగర్ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని బి.ఆర్. యస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నాగార్జునసాగర్ మిర్యాలగూడ, హుజూర్నగర్ , కోదాడ పరిధిలోని రైతుల పంటపొలాలు పొట్ట దశలో ఉన్నాయని, ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయక కొన్ని వరి పొలాలు ఎండిపోతున్నాయని సాగర్ ఎడమ కాలువకు నీరు విదుదల చేయకపోతే మిగిలిన పొలాలు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతులు ఒక్కో ఎకరాకు 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉన్నారని కనీసం ఒక పది రోజులు పాటు అయినా సాగర్ నీళ్లు ఇవ్వకపోతే పంట పొలాలు మొత్తం ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. హుజూర్ నగర్ నియోజక వర్గంలో కొన్నిచోట్ల కరెంట్ సరఫరాలో జాప్యం జరగడం వలన పంటలు ఎండి పోయే పరిస్థితి ఉంది. ఈ సమయంలో ప్రభుత్వం ఒక్క తడి సాగునీరు అందిస్తే పంట చేతికి వస్తున్నదని, అంతేగాక గ్రామాల్లో వర్ష బావ పరిస్థితుల వలన త్రాగునీరు ఇబ్బందులు తలెత్తుతున్నాయని దీంతో మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నార ని, వెంటనే చెరువులు నింపడం ద్వారా తాగునీరు సమస్యను పరిష్కరించుటకు జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.అర్.యస్ నాయకులు అబ్దుల్ నబి, గుజ్జుల అంజిరెడ్డి, అలీ, ఉస్తేల లింగారెడ్డి దనమూర్తి, కర్నాటి అంజి రెడ్డి, కుందూరు భాస్కర్ రెడ్డి, సామల మట్టారెడ్డి, గండు సైదులు, ముజీబ్, తోట బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల వ్యయనిర్వహణ కమిటీ సభ్యులకు శిక్షణా



నల్లగొండ పిబ్రవరి 23(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల వ్యయ నిర్వహణ కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎన్నికల ఎక్స్ పెండించర్ అండ్ మానిటరింగ్ నోడల్ అధికారి, జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ వ్యయ పరిశీలకులకుల బృందాలు, ఎంసీఎంసీ కమిటీ సభ్యులకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని ఎలా లెక్క కట్టాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చెక్ పోస్ట్ ల వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించడం బ్యాంకుల ద్వారా మొత్తాలు దొరికిన సమయంలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతేకాక

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయానికి సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణ, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, కోపరేటివ్, లీడ్ బ్యాంక్, ఎక్సైజ్, ట్రాన్స్కో, పోలీస్, కోపరేటివ్, ట్రెజరీ, ప్లానింగ్ అధికారులతో కలిసి పని చేయాలన్నారు. ఎన్నికల విధులలో భాగంగా వివిస్టి, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి సి, వి ఎస్ టి, తదితర కమిటీలు పనిచేస్తాయన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) విధులు బాధ్యతలు, వ్యయ నిర్వహణ ప్రకటనలు జారీ అనుమతులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే న్యూస్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, ఎన్‌ఐసి అధికారి గణపతి రావు, ఎంసీఎంసి సభ్యులు శేషాచార్యులు, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**విశ్వ ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రయ్య**



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి) : మహిళలు సొంతంగా ఎదిగితేనే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని విశ్వ ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ దేవిడ్ చంద్రయ్య అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ లోని కడీల బావి తండాలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యం ప్రజలకు అవసరమైన ఫినాయిల్, వాసిలిన్, జండూబామ్, సర్ఫ్ వంటి వాటిని తయారు చేసి చూపించారు. వీటిని స్థానిక మహిళలకు నేర్పించారు. వీటిని తయారుచేసి ప్రజలకు అమ్మితే డబ్బులు సంపాదించుకోవచ్చు అని తెలిపారు. మహిళలు ఇంటి వద్దనే ఉండి వీటిని తయారు చేసుకొని మార్కెటింగ్ చేసుకోవాలని సూచించారు. దీనివలన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారన్నారు. మహిళలు అభివృద్ధి సాధిస్తేనే కుటుంబాలు గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కిషన్, రాములు ,అనిత, గన్నా, సువర్ణ, శోభ, సబిత, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు నిర్వాహకులకు అవగాహన

**ఎస్సై చందా వెంకటేశ్వర్లు**



మునుగోడు ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి): బెల్ట్ షాపుల నిర్వాహకులతో మునుగోడు ఎస్సై చందా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా మండల ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్న క్రమంలో మద్యపాన నిషేధం లో భాగంగా మునుగోడు మండల పరిధి కొరటికల్, కొంపల్లి,చల్మెడ,చొల్లేడు గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిని స్థానిక మునుగోడు పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి అవగాహన కల్పించారు. జనరల్ షాపులలో మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల జనరల్ షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో మంత్రుల పర్యటన

**ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే**

చింతలపాలెం ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ %౮% పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 11 :45



గంటలకు హెలికాప్టర్ లో మేళ్లచెరువు లోని మైహోమ్ కి చేరుకోనున్న మంత్రులు అక్కడ నుండి చింతలపాలెం మండలంలోని నక్కగూడెం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన, అనంతరం దొండపాడు గ్రామంలోని 400 కోట్లతో పెట్టుబడితో ప్రారంభిస్తున్న ఇన్నోవేరా ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం జువారి సిమెంట్ లో భోజనం చేసి హెలికాప్టర్ ద్వారా తిరిగి హైదరాబాద్ వెళ్ళనున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన నేపథ్యంలో మంత్రులు పాల్గొననున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రుల పర్యటన విజయవంతం అయ్యేలా అధికారులందరూ తమకు కేటాయించిన పనులను సమర్థవంతంగా సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారి వెంట అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓర్పు సహనం అలవర్చుకోవాలి

ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలి
ఎంపీడీఓ భాస్కర్, ఎస్ఐ భాస్కర్ రెడ్డి
గృహహింస నిరోధక చట్టంపై అవగాహన అవసరం
సార్ప్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరూ బాధ్యతతో మేలుగుతూ లింగబేధం లేకుండా ఓర్పు సహనం అలవర్చుకోవాలి అని ఎంపీడీఓ భాస్కర్ రావు ఎస్ఐ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సార్ప్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సార్ప్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ ప్రతి మహిళకు గృహహింస నిరోధక చట్టంపై అవగాహన అవసరం అని ఎవరైతే మహిళలు గృహహింసకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 181 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ ఎస్సై భాస్కర్ రెడ్డి డిసిపిఓ సైదులు సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ లావణ్య సార్ సంస్థ సిబ్బంది సరిత స్వరూప రాకేష్ స్వామి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్న రైతన్నలు

ఆరుగాలం కష్టపడ్డ రైతుకేది భరోసా....
సరైన గిట్టుబాటు ధర నివ్వని మిల్లర్లు...

నేరేడుచర్ల ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో రైస్ మిల్లర్లు ఖరీఫ్ సీజన్లో వడ్ల యొక్క మద్దతు ధర 3000 రూపాయలు పలికింది. రబి సీజన్లో మాత్రం వడ్ల యొక్క మద్దతు ధర 2300 నుంచి 2500 ధరకు తగ్గించి రైస్ మిల్లర్లు రైతుల నిండా ముంచు తున్నారు. ఆరుగాలం కష్టపడ్డ రైతుకు చివరికి మెలిగేది ఉరి అని రైతులు బాధపడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మిల్లర్లతో మాట్లాడి రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.



## రెండుపథకాల అమలుకై సీఎం ఆదేశాలు ఇవ్వడం పట్ల హర్షం

కొమ్ము యాదయ్య మహారాజ్



నార్కట్ పల్లి ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో భాగంగా మరో రెండు పథకాల అమలుపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశం ఇవ్వడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (మాజీ ఎంపిటిసి) ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ఈనెల 27వ తేదీన ప్రారంభం కానందున, ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహాలక్ష్మి పథకంలో 500 కి గ్యాస్ సిలిండర్ల పంపిణీ, గృహలక్ష్మి పథకంలో 2 యూనిట్ల ఉచిత కరెంటు అందజేస్తున్నట్లు, శుక్రవారం మీడియా ప్రకటన ఆయన అన్నారు.

# విద్యార్థులు జీవిత లక్ష్యంతో పాటు, పరీక్షల లక్ష్యాన్ని సైతం నిర్దేశించుకోవాలి



ప్రతి విద్యార్థి తన సామర్థ్యం తో పాటు, సబ్జెక్టు విషయాన్ని సైతం అభివృద్ధి చేసుకోవాలి
జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలి
జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి): జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పరీక్షల లక్ష్యంతో పాటు, జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహంలో గట్టుప్పల, మర్రి గూడెం, ఐటిపాముల, నల్గొండ ల గిరిజన బాలుర వసతి గృహ విద్యార్థులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన పదవ తరగతి ప్రేరణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు స్ఫూర్తి నింపుతూ ప్రతి విద్యార్థి తన బలాన్ని, బలహీనతలను విశ్లేషణ చేసుకోవాలని, పరీక్షలలో మార్కులను ఎలా పెంచుకోవాలో ఆలోచించాలని చెప్పారు. పదవ తరగతి పరీక్షలకు ఇంకా ఒక నెల సమయం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి తన సామర్థ్యం తో పాటు, సబ్జెక్టు విషయాన్ని సైతం అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇందుకుగాను ఏ విషయంలో వెనకబడి ఉన్నారో దాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో దృష్టి సారించి ఎవరికి వారే విశ్లేషణ చేసుకుంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని సూచించారు.



విద్యార్థులు జీవిత లక్ష్యంతో పాటు, పరీక్షల లక్ష్యాన్ని సైతం నిర్దేశించుకుని ముందుకు సాగాల్సిందిగా పిలుపునిచ్చారు. అంతేకాక విద్యార్థులు ఒకరికొకరు తాము నేర్చుకున్న విషయాలను పరస్పరం చర్చించుకోవాలని, చదివే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, గుర్తుంచుకునే నైపుణ్యాల పై దృష్టి సారించాలని, కష్టపడి చదవాలని, ఏదైనా సమస్య వస్తే వెనకడుగు వేయవద్దని, భయపడవద్దని, వార్తాపత్రికలను చదవడం అలవాటుగా చేసుకోవాలని, జనరల్ నాలెడ్జి పెంచుకోవడానికి కృషి చేయాలని చెప్పారు. ఎవరికి వారు ఏం కావాలో వారే నిర్ణయించుకోవాలని, ఒకసారి జీవితం లో అనుకున్నది సాధిస్తే తక్కినవన్నీ వాటంత అవే సమకూరుతాయని అన్నారు. ఈ సందర్భంగా వసతిగృహంలో ఆమె మొక్కను నాటారు. హౌసింగ్ పిడి, ఇన్చార్జి డి టి డబ్ల్యూ రాజ్ కుమార్, ఎ టి డబ్ల్యూ ఓ లక్ష్మారెడ్డి, హాస్టల్లో వెల్ఫేర్ అధికారి రామకృష్ణ, ఐటిపాముల ప్రిన్సిపల్ హనుమాక్షి తదితరులు ఉన్నారు.





## 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత

దామరచర్ల,ఫిబ్రవరి 23, ( ప్రజా జ్యోతి): దామచర్ల మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. టాటా యోధ వాహనంలో 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మిర్యాలగూడ వైపు నుండి ఆంధ్రాకు తరలిస్తుండగా దామచర్ల శివారు జానపాడు రోడ్డు వద్ద పోలీసు వాహనాన్ని చూసిన కంగారులో సదరు అక్రమార్కుడు నిలిపి ఉన్న లారీని ఢీ కొట్టి, వాహనాన్ని వదిలి పారిపోయాడు. పోలీసులు వాహనాన్ని అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక చర్యలు

ఎంపీపీ గూడెపు శ్రీనివాసు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి): వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ గూడెపు శ్రీనివాసు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వేపల సింగారం గ్రామంలో ఎంపీపీ గూడెం శ్రీనివాస్ మంచినీటి బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మండల పరిషత్ నిధులనుండి మంచినీటి బోరును ప్రారంభించినట్లు తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడిని అధిగమించేందుకు బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో అనేక ప్రగతి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, ప్రత్యేక అధికారి కే శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుందూరు శ్రీనివాస్ రెడ్డి, రెక్కల ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ కలకండ జయరాజు, చిన్నప్ప , పంచాయతీరాజ్ కార్యదర్శి గిరిజాకుమారి నాగిరెడ్డి, శ్రీనివాసు, పాల్గొన్నారు.

## మొక్కలు చెల్లించుకుంటున్న భక్తులు

# జనసంద్రంగా యాదాద్రి మేడారం





రాజాపేట, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని చిన్న మేడారం, చల్లూరు యాదాద్రి మేడారం, లక్ష్మక్కపల్లి గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర శుక్రవారం జనసంద్రం గా మారినది. కొబ్బరికాయలు కొట్టడం, ఒడిబియ్యం సమర్పణ, తలనీలాలు ఇవ్వడం, బోనాలు సమర్పించడం, నిలువెత్తు బంగారం అందించడం, కోళ్లు గొర్రెలు మొక్కులు చెల్లించడం, పసుపు కుంకుమ అందించడం, అమ్మవార్లకు వస్త్రాలు సమర్పించడం, నగదు రూపేనా హుండీలో మొక్కులు చెల్లించడం వివిధ మొక్కులు భక్తులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు వేలాదిమంది భక్తులు రాజాపేట మండలం జాతర్లకు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. మొదటిసారి ప్రారంభమైన చల్లూరు యాదాద్రి మేడారం జాతరకు సుమారు 50 వేల మంది భక్తులు హాజరు కావడం విశేషం. మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి తో పాటు మరికొందరు జాతర నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పొట్టిమర్రి కూడలి ఇబ్రహీంపురం చౌరస్తా నుండి భక్తుల కోసం ఉచిత ఆటో వసతి కల్పించారు. జాతర వద్ద వ్యాపారస్తులకు ఉచితంగా స్థలాల కేటాయింపు సదుపాయం కల్పించి విద్యుత్తు, మంచినీరు, మజ్జిగ, వైద్య శిబిరాలు పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు జాతర సందర్శించగా వారికి నిర్వాహకులు స్వాగతం పలికి సత్కరించారు. జాతర వద్ద అనేక గుడారాలు వెలిశాయి. కుంకుమ భరిణి ల రూపంలో గద్దలపై నెలకొన్న సమ్మక్క సారలమ్మ తల్లులను తనివి తీర దర్శించుకున్న భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. కోరిన కోర్కెలు తీర్చే కోయబిడ్డలు, దయగల తల్లులు అయిన జగమేలే సమ్మక్క సారలమ్మల దర్శనం కోసం చల్లూరు గ్రామానికి పుట్ట పగిలి చీమలు వచ్చినట్లుగా, అన్ని దారుల నుండి భక్తజన సందోహం జాతర వద్దకు చేరుకుంది. కల్లు సాకలు, శివసత్తుల శిగాలు, చిందులేసే యువకులు డప్పు వాయిద్యాలు మైకుల ద్వారా పాటలు "జై సమ్మక్క, జై సారలమ్మ"తో అమ్మవార్లను కొలుస్తూ జాతర సాగింది. పోలీసులు సంబంధిత అధికారులు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు తీసుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే అన్ని వర్గాల కులాల ఐక్యతకును చాటిచెప్పే విధంగా చల్లూరు యాదాద్రి మేడారం జాతర కొనసాగిందని మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి తోటి నిర్వహకులు సంతోషం వ్యక్తం చేస్తూ సహకరించిన పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## చిన్న మేడారంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల ప్రత్యేక పూజలు



రాజపేట ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి )రాజపేట మండలం కుర్రారం చిన్న మేడారాన్ని శుక్రవారం దర్శించుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా .మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ లు సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుని బంగారం సమర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగు బంగారం గా అమ్మవారు భక్తులు కోరిన కోరికలను తీర్చుతున్నారు కాబట్టి చిన్న మేడారం జన సంద్రోహరంగా మారిందన్నారు . ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట జెడ్పిటిసి తోటకూర అనురాధ, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జాతర నిర్వాహకులు, నియోజకవర్గ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్ లు చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, ఆర్కాల రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, పారుపల్లి ఎంపీటీసీ రాపోలు కవిత తిరుపతిరెడ్డి, గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎల్లు బాలలక్ష్మి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష్, పల్లె సంతోష్, ఎల్ల రామచంద్ర రెడ్డి, రేకులపల్లి మల్లారెడ్డి, బూత్కూరు నరసింహారెడ్డి, రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిదే వీరేశం, గుంటి కృష్ణ,, ఎర్ర గోకుల జస్వంత్, కట్కం స్వామి, ఠాగూర్ ధర్మేందర్ సింగ్, కోయ బాలరాజు, సంఘీ ఉపేందర్, తిరుపతి రెడ్డి, ఎర్ర గోకుల రాజు, పంబ కరుణాకర్, పాండవుల లక్ష్మణ్ గౌడ్, నీల బిక్షపతి, గజ్జల రాజు, ఎస్కే కరీం, ములుగు సోమలింగం, గొడుగు రాజు, చెరుకు కనకయ్య మోత్కుపల్లి బాలకృష్ణ,, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు గొంగిడి సునీతా ,బూడిద బిక్షమయ్యగౌడ్ లను సత్కరించారు.





## విద్యుత్ శాఖ స్టోరులలో పని చేసే వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): విద్యుత్ శాఖ స్టోరుల్లో పని చేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరణ గాని ఆర్టీజన్ కార్మికులుగా నైనా గుర్తించాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సమర్పించిన వినతిపత్రంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం హైదరాబాద్ లో ఆయనను కలిసి టీఎస్ ట్రాన్స్కో, టిఎస్ పిడిసిఎల్ లలో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఆయన వెంట సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీవీరారెడ్డి, అవాజ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎండి. అంజద్ లున్నారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడైన కొప్పుల వేణారెడ్డి నియమితులయ్యారు.



## లక్ష్మక్కపల్లి లో సొంత ఖర్చుతో సమ్మక్క- సారలమ్మ జాతర నిర్వహణ

రాజపేట, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా శుక్రవారం భక్తులు పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వెంకటపురం ప్రేమలత బాలరాజులు మాట్లాడుతూ తమ కుమారుడు కోసం సొంత ఖర్చుతో ఇంత మహోత్తర గిరిజనుల ఆరాధ్య దైవమైన వనదేవతల జాతరను భక్తులు పాల్గొని విజయవంతం చేసినందుకు తమకెంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. రానున్న జాతర పెద్ద ఎత్తున జరుపుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నాంపల్లి,ఫిబ్రవరి,23(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురై మరణించిన కోరే మహేష్(23) రూ.10వేలు, అలాగే అనారోగ్యంతో మరణించిన పందుల శీను కుటుంబానికి రూ.5వేలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశం మేరకు కాంగ్రెస్ మండల నాయకులు పూల వెంకటయ్య అందజేశారు. ఈ సందర్భంగా పెద్దాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి మృతులకు నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు పల్లె లింగయ్య, మేకల లక్ష్మీనారాయణ, మేకల గోపాల్, కోట నరసింహ, మేకల యాదయ్య, ఎదుళ్ళ ప్రశాంత్, పల్లె యాదయ్య, సుదనబోయిన రామస్వామి, ఎదుళ్ళ రాకేష్, గోపాల్ బొమ్ము ఆంజనేయులు, పల్లె రమేష్, బాధిత, కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సందర్శన



రాజాపేట, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వీరా రెడ్డి శుక్రవారం రాజపేట మండలంలో చిన్న మేడారం దేవాలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత రాజపేట గ్రామ పంచాయతీ నందు రికార్డులను పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. చారిత్రాత్మక గడికోటను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజపేట గ్రామపంచాయతీ లోని పూర్తి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏడు రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ప్రత్యేక అధికారి దినకర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి లను అభినందించారు. తగు సూచనలు ఇచ్చారు.ఎంపిడిఓ కూతల నాగవెని , ఎం. పి. ఓ. దినకర్ ,పంచాయతి కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డిలు ఉన్నారు.

